క్లుప్తంగా

ఐ ఓట్ ఫర్ షూర్‌పై అవగాహన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం కమిషనర్ మందమకరంద ఆధ్వర్యంలో 'ఐ ఓట్‌ఫర్ షూర్' కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కార్యాలయ ఉద్యోగులందరూ ఓట్ ఫర్ షూర్ కార్యక్రమంలో భాగంగా సిగ్నేచర్ క్యాంపు నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని ప్రజలందరూ స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి వినూత్నమైన పద్ధతిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. అసిస్టెంట్ కమిషనర్ మహేందర్‌రెడ్డి, ఆర్వో నరేందర్, మేనేజర్ జనార్దన్, సౌత్ తహసీల్దార్ బాలరాజు, మున్సిపల్ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకుల ప్రచారం



సిరికొండ: మండలంలోని రావుట్ల, న్యావనంది, హుస్సేన్‌నగర్, తాళ్లరామడుగు, గడ్కోల్, పందిమడుగు, తాటిపల్లి, రాంచంద్రపల్లి, పెద్ద వాల్గోట్ తదితర గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, నాయకులు ప్రసాద్, భాస్కర్, రమేష్, గంగారెడ్డి, రమేష్‌గౌడ్, జగన్, శ్రీధర్, బాలరాజునాయక్, శివాజీనాయక్, మోజీరాం, మల్లేష్, జాఫర్, సంతోష్, శ్రీనివాస్, నర్సింగ్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల పరిశీలన

ఖలీల్‌వాడి: నగరంలోని గౌతంనగర్ ఉర్దూ పాఠశాల, జీపీఎస్, కుమార్‌గల్లీలోని జీపీఎస్ బడులను డీఈవో దుర్గాప్రసాద్ గురువారం పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఉన్నతి, లక్ష్య వివరాలను హెచ్‌ఎంలను అడిగారు. విద్యార్థులతో పాఠ్యాంశాలకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.

నేడు వాగ్దేవి కళాశాలలో జాబ్‌మేళా

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఈనెల 17న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్లేస్మెంట్ ఆఫీసర్ రవీందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. టీంప్రో సంస్థ ఆధ్వర్యంలో వివిధ రకాల బ్యాంకులు, కార్పొరేట్ కంపెనీలో అన్ని రకాల ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అభ్యర్థులు వినియోగించుకోవాలన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు డిగ్రీ పాసై, 28 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండాలని, అన్ని ధ్రువపత్రాలతో జాబ్‌మేళాకు హాజరుకావాలన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి నెలకు రూ.25వేల నుంచి రూ.30వేల వరకు వేతనం ఉంటుదన్నారు. ఇంటర్వ్యూలు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కొనసాగుతాయన్నారు. ఐసీఐసీఐ, ఎస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, డీటీడీసీ, ఫెడ్‌ఈఎక్స్, టాటా ఏఐఏ, ఈఅండ్ కామ్ ఎక్స్‌ప్రెస్ కంపెనీలు మేళాలో పాల్గొంటాయని తెలిపారు. వివరాలకు 90005 82809, 74000 96529ను సంప్రదించాలన్నారు. కరస్పాండెంట్ సుజన్ కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, అధ్యాపకులు దత్తు, వేణుగోపాల్ ఉన్నారు.

నియామకం



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రానికి చెందిన ధాత్రిక భాస్కర్‌ను కాంగ్రెస్ ఓబీసీ స్టేట్ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఈమేరకు ఆయనకు గురువారం నియామకపత్రాన్ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ అందజేశారు. భాస్కర్ మాట్లాడుతూ.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్‌గార్గె, ఎంపీ రాహుల్ గాంధీ, పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఓబీసీ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్‌కు కృతజ్ఞతలకు తెలిపారు. రాష్ట్రంలో ఓబీసీ వర్గాలను బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు.

అభివృద్ధికి మారుపేరు ఇందూరు





యువకులను బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న గణేశ్‌గుప్తా.. నగరంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బిగాల సతీమణి లత, మేయర్ నీతూకిరణ్

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా
- పార్టీలో పలువురి చేరిక

నిజామాబాద్‌నాగారం: అభివృద్ధిలో ఇందూరు ముందంజలో ఉందని, నగరం అభివృద్ధికి మారుపేరుగా నిలిచిందని బీఆర్‌ఎస్ అర్బన్ అభ్యర్థి, ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. నగరంలో గురువారం రాత్రి 29వ డివిజన్‌కు చెందిన 200 మంది యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బిగాల గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్‌ఎస్ విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రెడ్కో మాజీ చైర్మన్ ఎస్‌కె అలీం, మాజీ డిప్యూటీ మేయర్ మాజాజ్ అలీ, బీఆర్‌ఎస్ నాయకులు కరీముద్దీన్ కమల్, ఫయాజ్, మతీన్, అమర్, సన ఉల్లాఖాన్, ఇంతియాజ్, భారి, ఫాహీం ఖురేషి, సమీ, మీర్ ముంతాజ్ అలీ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం..

నగరంలోని గంగస్థాన్‌లో గురువారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా సతీమణి లత, మేయర్ నీతూకిరణ్ ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేసి గణేశ్ బిగాలను గెలిపించాలని కోరారు.

కేసీఆర్ మాయమాటలు నమ్మొద్దు

- బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ
- నగరంలో జోరుగా ఎన్నికల ప్రచారం



నగరంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్న ధన్‌పాల్, బీజేపీ నాయకులు



ధన్‌పాల్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు, కాలనీవాసులు

సుభాష్‌నగర్: తెలంగాణ ప్రజలు పదేళ్లుగా కేసీఆర్ మాయమాటలు నమ్మి మోసపోయారని, ఇకముందు ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా అన్నారు. నగరంలోని 24వ డివిజన్ గాయత్రీనగర్‌లో గురువారం ఆయన ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేసి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పాలనపై ప్రజలు విసిగివేసారిపోయారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమల్జేయలేదన్నారు. అట్టడుగు వర్గాల ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కామారెడ్డిలో చెల్లని రూపాయి నిజామాబాద్‌లో చెల్లుతుందా అని అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీని ఉద్దేశించి అన్నారు. ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్‌గుప్తా ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రజలు ఆలోచించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కాలనీ మహిళలు, యువకులు ఆయనకు స్వాగతం పలికారు. కార్పొరేటర్ ఇప్పకాయల సుమిత్ర కిషోర్, నాయకులు కస్తూరి కృష్ణ, ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, నాగోళ్ల లక్ష్మీనారాయణ, శ్రీపాల్‌చారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూరల్‌లో హ్యాట్రిక్ విజయం సాధిస్తా



బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులతో బాజిరెడ్డి గోవర్ధన్

- బీఆర్‌ఎస్ అభ్యర్థి, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

మోపాల్: రాష్ట్రంలో మరోసారి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని, రూరల్‌లో తాను హ్యాట్రిక్ విజయం సాధిస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ధీమా వ్యక్తంచేశారు. నగరశివారులోని బోర్గాం(పి) గ్రామంలో గురువారం ఆయన బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ యువకులు పెద్దసంఖ్యలో బాజిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. రూరల్‌లో జరిగిన అభివృద్ధి, పథకాలకు ఆకర్షితులై అనేకమంది పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. గతంలో కంటే ఎక్కువ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఈగ నర్సారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, హన్మండ్లు, బంటు దాసు, పండరి, సంతోష్, గుత్ప శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు మద్దతుగా ఎమ్మార్పీఎస్ తీర్మానం



నిజామాబాద్‌నాగారం:జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో గురువారం ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘ నాయకులు బీఆర్‌ఎస్‌కు మద్దతుగా ఉంటామని తీర్మానించారు. అనంతరం అర్బన్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి సల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ పార్టీ కి మద్దతుగా ఉంటామన్నారు. మాదిగలను మోసం చేయడానికి ప్రధాని కమిటీ వేస్తామని చెప్పడం కాలయాపన చేసి మాదిగలను మోసం చేయడమే అన్నారు. నాయకులు గుండారం మోహన్, ఉపాధ్యక్షుడు గిన్నారం రవి, గణేష్ గంగేశ్వర్, రమేష్, నితిన్ కుమార్, పవన్ కుమార్, శేఖర్, దమ్మ పాల్ బాల్రాజ్ అనురాధ, పద్మ, రూప, సావిత్రి, రాజవ్వ, మల్లవ్వ, శేఖర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

18న చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధులు

నిజామాబాద్ సిటీ: చాంబర్ ఆఫ్ కామర్స్ 14వ నూతన కార్యవర్గం ప్రమాణా స్వీకారం కార్యక్రమం ఈనెల 18న నగర శివారులోని హోటల్ కృష్ణలో నిర్వహించనున్నట్లు చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడు జగదీశ్వర్‌రావు తెలిపారు. నగరంలోని నిజామాబాద్ మర్చంట్ అసోసియేషన్ భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాణస్వీకారం కార్యక్రమానికి జిల్లా జడ్జి కుంచాల సునీత ముఖ్యఅతిథిగా, తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ హైదరాబాద్ అధ్యక్షుడు జయదేవ్ ఇన్‌స్టలేషన్ అధికారిగా, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు రవికుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈసంస్థ వర్తక, వాణిజ్య, పరిశ్రమల శ్రేయస్సు కొరకు కృషి చేస్తుందని, ప్రజా సమస్యలకు పరిష్కారం కొరకు ప్రజల సహాయంతో ప్రభుత్వాన్ని సంప్రదిస్తుందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కమల్ కిషోర్ ఇనానీ, సభ్యులు శ్రీనివాస్‌రావు, రాజు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



నిజామాబాద్ సిటీ: నగరంలో అయ్యప్ప దీక్ష మాలధారణ మొదలైంది. ఈసందర్భంగా గంగాస్థాన్ మారుతీనగర్‌లో గురువారం బ్రహ్మశ్రీ జోషి మధుసూదన్ శర్మ, రుగ్వేద ఘనపాటి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష స్వాములకు మాలధారణ చేసి పీఠం పూజ, పడిపూజ వైభవంగా నిర్వహించారు. గురుస్వాములు మనోహర్, ప్రసాద్, కన్నెస్వాములు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన ప్రజలు



కేశ్‌పల్లి నుంచి కేసీఆర్ సభకు తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు



రాంనగర్ గ్రామం నుంచి..



మోపాల్ మండల కేంద్రం నుంచి..

జక్రాన్‌పల్లి/నిజామాబాద్ రూరల్/మోపాల్/సిరికొండ: డిచ్‌పల్లి మండల కేంద్రం శివారులో గురువారం సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సభకు రూరల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. ఆయా గ్రామాల స్థానిక నాయకులు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి, పార్టీ శ్రేణులను ప్రజలను సభాస్థలికి తరలించారు. ఎంపీపీలు విమల రాజు, లతా కన్నీరాం, జెడ్పీటీసీలు తనుజా శ్రీనివాస్‌రెడ్డి, కమల నరేష్, భోజన్న, పుప్పాల శ్రీనివాస్, అజీమ్, నాయకులు శ్రీనివాస్‌రావు, ముత్యంరెడ్డి, గోర్కంటి లింగన్న, మోహన్‌రెడ్డి, ఉమాపతిరావు, సిద్దార్థ, సాయిరెడ్డి, సతీష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అండ

- అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ



షబ్బీర్‌అలీని సన్మానిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

ఖలీల్‌వాడి: రిటైర్డ్ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ అన్నారు. నగరంలోని ఖలీల్‌వాడిలోని ఓల్డ్ ఎంఆర్వో కార్యాలయంలో గురువారం రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆఫీస్‌లో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో షబ్బీర్‌అలీ పాల్గొని, మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తిని కాబట్టి అవకాశం ఇస్తే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గెలిపించాలని ఉద్యోగ సంఘాల నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

మార్నింగ్ వాక్‌లో ప్రచారం..

నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ గురువారం మార్నింగ్ వాకింగ్ చేస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. అక్కడికి వచ్చిన వాకర్స్‌తో మాట్లాడుతూ తనను గెలిపించాల్సిందిగా వారిని అభ్యర్థించారు. అనంతరం కంఠేశ్వర్ రోడ్డుపై టీ స్టాల్‌లో టీ తాగుతూ ప్రజలతో మమేకమై మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గడుగు గంగాధర్, నరాల రత్నాకర్, రామకృష్ణ, దయాకర్, నజీబ్‌అలీ, శరత్ పవీణ్ గౌడ్, వేణుగౌడ్ పాల్గొన్నారు.

ఖలీల్‌వాడి: నగరంలోని కోటగల్లిలో గురువారం అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ కార్నర్ మీటింగ్ నిర్వహించి, మాట్లాడారు. కేసీఆర్ ఫ్యామిలీ, కేసీఆర్, హరీశ్‌రావులతో పాటు ఎమ్మెల్సీ కవిత కిరాయి ఇళ్లలో ఉండి ఇప్పుడు ఇన్ని కోట్లు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు కేశ వేణు, రామర్తి గోపి, రత్నాకర్ పాల్గొన్నారు.



నగరంలో వ్యాయామం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ

ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి



మైలారంలో మాట్లాడుతున్న రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి

ధర్పల్లి: రాష్ట్రంలో, నిజామాబాద్ రూరల్‌లో ప్రజల ఆశీస్సులతో ఎన్నికల్లో విజయం సాధించి, కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని రామడుగు, కేశారం, మైలారం, చల్లగర్గ, డీబీ తండా, దుబ్బాక, ఎస్‌బి తండా, దమన్నపేట్, బేల్యాతండా, మరియతండా, ఇంద్రానగర్, గోవిందపల్లి గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షసుల పరిపాలన పోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. సామాన్యుడికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కిసాన్ కేత్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్, నాయకులు చెలిమెల నర్సయ్య, రాజు, భగవత్‌రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దుర్గామాత ఆలయ వార్షికోత్సవం

సుభాష్‌నగర్: నగరంలోని పాత కలెక్టరేట్ ఆవరణలోగల నవ దుర్గామాతా ఆలయం 2వ వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అలుక కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని అన్ని శాఖల ఉద్యోగులు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులై తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,101	వెండి (కిలో)	77,100
22 క్యారెట్స్	57,261	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	15	30
దొండకాయ	15	30	ఆలుగడ్డ	18	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	15	30	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 సప్త సాగరాలు దాటి -10.50,10.25
స్పార్క్ లైఫ్(తెలుగు)-1.40,7.20
మా ఊరి పొలిమేర-2(తెలుగు)-4.45

స్క్రీన్-2 మంగళవారం(తెలుగు)-10.35, 1.30, 4.20,7.30,10.20

స్క్రీన్-3 టైగర్-3(హిందీ)-10.30, 1.30, 4.30 ,7.30 ,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 మంగళవారం(తెలుగు)-10.00,1.10, 4.20,7.30, 10.40

స్క్రీన్-2 టైగర్-3(హిందీ)-11.45,3.10, 6.35, 10.00

స్క్రీన్-3 జనం(తెలుగు)-11.00
సప్త సాగరాలు దాటి(తెలుగు)-1.50, 10.40
అన్వేషి(తెలుగు)-5.00
మై నేమ్ ఇస్ శృతి(తెలుగు)-7.50

స్క్రీన్-4 టైగర్-3(హిందీ)-10.05
స్పార్క్ లైఫ్(తెలుగు)-1.30, 10.30
మా ఊరి పొలిమేర-2(తెలుగు)-5.00
కోడా కోలా(తెలుగు)-7.50

దేవి మా ఊరి పొలిమేర-2(తెలుగు)

నటరాజ్ టైగర్-3(హిందీ)

లలితామహల్ భగవంత్ కేసరి(తెలుగు)

విజయ్ మంగళవారం(తెలుగు)